# మౌలాలి డివిజన్లో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్కే హౌసింగ్ కాలనీలలో కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ఏ ఈ మధురిమ తో కలిసి పర్యటించారు. కాలనీలలో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుని పూర్తికాని రోడ్లు త్వరలో పూర్తి చేస్తామని కాలనీవాసులు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పోశెట్టి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధాబాయి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు





# ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి వ్యతిరేకులు ఖబర్దార్

## ఓయూ విద్యార్థి నాయకులు

**తెలంగాణ వీణ/ఓయూ:**

కాంగ్రెస్ ప్రజా పాలన,సిఎం రేవంత్ రెడ్డి పై, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై ఆసత్య ఆరోపణలు, ప్రచారం చేస్తున్నా గాదరి కిషోర్ ,కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యలను హెచ్చరిస్తున్నాం.అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి 2018 జులై 19 భూసేకరణకు అనుమతులు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ సమయంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భూసేకరణకు పూర్తి సహకరించాడు,బీఆర్ఎస్ కుటుంబ 10 ఏళ్ల పరిపాలనలో నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను పట్టించుకోకుండా జిల్లాని ఆగం చేసినటువంటి దొర కుటుంబానికి వత్తాసు పలికి తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల రక్తాన్ని తాగి ఇసుక మాఫియా నడిపి, ఎంతోమంది దళిత, సామాజిక ఉద్యమకారుల మీద అత్యాయత్నం చేయించి, దాడులు చేయించిన నీచమైన చరిత్ర హీనుడివి గాదరి కిషోర్ నువ్వు సిఎం పై,కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ , వేముల వీరేశం గారిపై తప్పుడు ప్రచారాలు చెస్తే సహించేది లేదు ,వారి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు, నల్లగొండ నియోజకవర్గం లో ఐదేళ్ల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి చేయక, కేవలం రంగుల ప్రపంచాన్ని చూయించి ఇప్పుడు, ఓడిపోవడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్న కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ అభివృద్ధిపై చర్చ సిద్దామా అని సవాల్ విసురుతున్నాం. నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ను హెచ్చరిస్తున్నాం, వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారి, నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధిని మరిచి ప్రజల్ని పిండి పిప్పి చేసి, ప్రశ్నించిన ,ప్రజలు, యువత పై అక్రమ కేసులు బనాయించి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నిధులు తీసుకురాకుండా కాలయాపన చేసి ,నిన్ను నమ్మిన నియోజకవర్గ ప్రజలను నట్టేట ముంచిన చరిత్ర నిది, రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం పని చేసి , వివిధ కంపెనీలకు అక్రమంగా భూముల అప్పజెప్పి నేడు మొసలి కన్నీరు కారుస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై అసత్య ప్రచారాలు చేస్తే నమ్మే స్థితిలో ప్రజలు లేరని గుర్తు చేస్తున్నాం, ప్రజానేత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై గారి పై , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తే జగదీశ్ రెడ్డి తొ సహ మీరందరు దానికి తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, వలిగొండ నరసింహ, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పల్లపు చందు,నోముల శేష్,బోనాల నగేష్ విద్యార్థులు అభి, శంకర్, ప్రవీణ్, శివ శంకర్, దిలీప్ , మహేశ్, అశోక్ పాల్గొన్నారు.





# ఘనంగా పి.డి.ఎస్.యూ. అర్థ శతాబ్దోత్సవ సభ

## జార్జి, జంపాల స్ఫూర్తితో పాసిజానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దామం- శాస్త్రవేత్త, కవి గౌహర్ రజా

**తెలంగాణ వీణ/ఓయూ:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఆవిర్భవించి యాభై ఏళ్లు అవుతున్న సందర్భంగా గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్దోత్సవ సభను పీ.డీ.ఎస్.యు తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల నుండి ఠాగూర్ ఆడిటోరియం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ చిహ్నమైన బిగిపిడికిలి జెండాను మొదటి అధ్యక్షులు గురువారెడ్డి ఎగురవేశారు. ఈ సభకు ప్రధాన వక్తగా హాజరైన శాస్త్రవేత్త, కవి గౌహర్ రజా మాట్లాడుతూ భారత దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నదని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఫాసిజం నాట్యం చేస్తుందని ,ఈ ఆలోచనల సంఘర్షణలు అనేకచోట్ల కనపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేసిన దాడుల్లో భాగమే సీఏఏ అన్నారు. నియంతృత్వంతో రైతు నల్ల చట్టాలు తెస్తే, రైతాంగమంతా నెలల తరబడి ఉద్యమించి మోడీ తలలు వంచారని, విప్లవ విద్యార్థులైన పి.డి.ఎస్.యూ. వారు దేశంలోని విద్యార్థులను, ప్రజలను చైతన్య పరిచి బీజేపి అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలపై పోరాడేలా చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ప్రొ.హరగోపాల్, ప్రొ. లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా,ఆరెస్సెస్ దేశ ప్రజలను విభజించి విద్వేష రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి పాఠ్యాంశాల్లోకి మత చాందస భావజాలాన్ని ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయోగాలకు నిధులు కేటాయించకుండా దేవుళ్లకూ, గుళ్లకూ ఇస్తూ, దేశాన్ని వెనక్కి తీసుకెళు



తున్నారని, విద్యనూ, విద్యాలయాలనూ కేంద్రీకృత, కాశాయికరణ దిశగా నడిపించడానికి సిలబస్ ను అబద్దాలతో నింపుతున్నారని, యూనివర్సిటీల్లో ఏబీవీపీ భావజాలం ఉన్న వారిని ఛాన్సులర్స్ గా నియమిస్తూ తమ ఉనికిని పెంచుకుంటున్నారని, ప్రగతిశీల శక్తులు ఏకమయ్యి సమాజాన్ని విడదీస్తున్న మతతత్వ శక్తులను ఎండగట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, ఎస్.వెంకటేశ్వర రావు పి.ప్రసాద్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఈ ఉపేందర్, గోపికృష్ణ, డాక్టర్ దుబ్బ రంజిత్, అనురాధ, మరియు తెలంగాణ,ఏపీ రాష్ట్రాల



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, మధు,భూషణం,రాజశేఖర్,శ్రీకాంత్,నాగరాజు,భాస్కర్,వినోద్ కుమార్ , వివిధ రాష్ట్రాల విద్యార్థి నాయకులు అమన్ దీప్ సింగ్, రోహిత్ సోలంకి, ఆత్రేయో మండల్, మున్నా కుమార్, కన్హూ చరణ్, నవాజ్ ఖాన్, అన్బు, సర్వార్ జహన్,సరోవర్, సూర్య తదితరులు తమ సందేశాలను ఇచ్చారు.

# తెలంగాణ స్టేట్స్ ఉమెన్ రైట్స్ అధ్యక్షుడిగా మోమిన్ భాషా

**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి.**

తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా మోమిన్ భాషా నియమితులయ్యారు. ఈ నియమకాన్ని తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు అడ్వకేట్ అయ్యప్ప నియమించారు. తనకు సహకరించిన నేషనల్ డైరెక్టర్ చైర్మన్ రాజు, తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శి కేఎల్ నారాయణరెడ్డి కి,తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు



# ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్..

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

రెండు సంవత్సరాల క్రితం మల్కాజ్గిరి దస్తావేజులేఖరుల సంక్షేమ సంఘం రిజిస్ట్రేషన్ చేసుకొని కొనసాగుతున్న సభ్యుల యొక్క పదవీకాలం పూర్తయిన తరుణంలో మరలా ఎలక్షన్లకు తేదీలను ప్రకటించి, ఎలక్షన్స్ నిర్వహించగా 44 మంది దస్తావేజు లేఖరులు ఏకగ్రీవంగా పాత సభ్యులని ఎన్నుకోవడం జరిగింది .ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు తెలిపారు, లక్ష్మణ్ అధ్యక్షుడు, వంశీ ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చేకొండా నరేష్ బాబు, సహాయ కార్యదర్శి నజీర్, కోశాధికారి ఈశ్వర్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి దస్తావేజు లేఖరులకు దస్తావేజులలో ఎటువంటి అసౌకర్యం ఉన్న వాటిని నివృత్తి చేయటమే కాకుండా వారి వారికి లబ్ధి చేకూరే విధంగా చూస్తామని తెలియజేశారు.

# వృద్ధాశ్రమానికి టి వి బహుకరించిన 3 జీహెచ్ఆర్

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా 3 జీ హెచ్ ఆర్ సర్వీసెస్ ప్రతినిదులు ధీరజ్ కుమార్, శిరీష లు గురువారం మడ్ ఫోర్ట్ లో ని వృద్ధాశ్రమానికి స్మార్ట్ కలర్ టీవీ ని బహుకరించారు. అనంతరం మహేంద్ర హిల్స్ లోని అనాదశ్రమం పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, మంచినీటి గ్లాసులను అందచేశారు. వృద్ధాశ్రమంలో వృద్దులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు 3జీ హెచ్ ఆర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిధులు ధీరజ్ శిరీష లను ఆశీర్వదించారు.



# మహమ్మద్ గూడా... శ్రీనివాస్ నగర్ సెక్షన్ పరిధిలో ఆకస్మిక తనిఖీ చేసిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి





**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు.. ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా జలమండలి ఎండి కె. అశోక్ రెడ్డి,డిఓపి వన్ కె. విజయ రావు, మారేడ్ పల్లి జిఎం వినోద్ కుమార్, సిజిఎం ప్రభు, మేనేజర్ నవ్య అధికారులతో కలిసి గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని మహమ్మద్ గుడా, శ్రీనివాస్ నగర్ సెక్షన్ పరిధిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా చాలా కాలం నుంచి పైప్లైన్లలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి ఫిర్యాదులు ఉన్న తమకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక డ్రైనేజీ, పైపులైన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేయించడం జరిగిందని ఎండి పేర్కొన్నారు.

